




# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 22 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 3


## జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షునిగా చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

**– హాజరైన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి,రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**నల్లగొండ, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :** 2014 ముందు తెలంగాణ లో వ్యవసాయ రంగం అగమ్యగోచరంగా ఉండేదని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంత కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు .ప్రస్తుతం రైతులకు 24 గంటల ఉచిత కరంట్ ను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. జిల్లా రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షునిగా చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ కార్యాలయం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన మంత్రి జగదీష్ రెడ్డి , ఎమ్మెల్సీ రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు .ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ 2014 ముందు తెలంగాణ లో వ్యవసాయ రంగం అగమ్యగోచరంగా ఉండేదని ,ప్రస్తుతం రైతులకు 24 గంటల ఉచిత కరంట్ ను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి,రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ,ఎమ్మెల్సీ మంకెన కోటి రెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి ,గాదరి కిషోర్ కుమార్,చిరుమర్తి లింగయ్య, రవీంద్ర కుమార్ , భాస్కర్ రావు , కార్పొరేషన్ చైర్మన్ లు తిప్పన విజయ సింహ రెడ్డి, దూది మెట్ల బాలరాజు యాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే పైళ్ల రైతు పక్షపాతి

**– రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి..**

## బీబీనగర్‌లో ప్రజా గోస – బీజేపీ భరోసా


వివరాలు 2లో


## ఆరోగ్య జిల్లాగా మారిన సూర్యాపేట

**45వ వార్డు ప్రజల కోసం ఉచితంగా ఆరోగ్యశ్రీ ఆన్‌లైన్‌లో నమోదు చేయడం హర్షణీయం**



**సూర్యాపేట, ఫిబ్రవరి21(మనం న్యూస్):** రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఆరోగ్య జిల్లాగా మారిందని, మంత్రి జగదీష్‌రెడ్డి కృషితో సూర్యాపేట జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజ్, జనరల్ ఆసుపత్రి, బీఎస్సీ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని డీఎంహెచ్‌వో డాక్టర్ కోటాచలం, 45వ వార్డు కౌన్సలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలకోసం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్, ఆయుష్మాన్ భారత్–ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలన్నారు. సూర్యాట జిల్లా కేంద్రంలోని గండూరి జానకమ్మ ఉచిత వాటర్ ప్లాంట్ వద్ద మంగళవారం జరిగిన ఉచిత కెవైసి ఆన్ లైన్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆధార్ కార్డు కలిగిన పట్టణ ప్రజలు ఆపరేటర్‌ల సహాయంతో ఉచితంగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు పొందిన వారికి ప్రభుత్వ మరియు గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రిలో సంవత్సరానికి ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం లబిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నూకల వెంకట్‌రెడ్డి, సయ్యద్ సలీం, అడ్వకేట్ గుడిపూడి వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, సతీష్, శ్రీనివాస్, ఫణి, రామాచారి, రమణ, జగదీష్, భూతరాజు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా హాజరత్ అబ్బాస్ దర్గా

**–హిందూ–ముస్లీం తేడా లేకుండా సర్వమతాలకు సమ్మేళనమే దర్గా**

**–శ్రీమక్కామహేశ్వరస్వామి దేవాలయం ఆధ్యాత్మికకు మరోరూపం**



**చింతపల్లి ఫిబ్రవరి 21(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పి.కే.మల్లేపల్లి గ్రామంలో హజరత్ అబ్బాస్ దర్గాలో నేటి రాత్రి నుంచి ఈ నెల 23 వరకు అత్యంత వైభవంగా 54వ ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రెండోవ జాన్‌పహాడ్‌గా ప్రఖ్యాతి చెందుతున్న హజరత్ అబ్బాస్ దర్గాలో హిందూ–ముస్లీం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ మసీద్‌ను దర్శంచుకోని మొక్కులు తీర్చుకోవడం జరుగుతోంది. దర్గా గుట్టపై శ్రీమక్కామహేశ్వరస్వామి దేవాలయం ఏర్పాటు చేశారు. స్వర్గీయ మహ్మద్ లతీబ్ సాహేబ్ 60 సంవత్సరాల నుంచి దర్గాలో ఉర్సు ఉత్సవాలు నిర్వహించేవారు. ప్రస్తుతం వారి కుమార్లు ముత్తవలీ మహ్మద్ ఛాంద్‌పాష ఆధ్వర్యంలో నేటి రాత్రి 10 గంటలకు గంధ(సంథాల్) పి.కే.మల్లేపల్లి గ్రామం నుంచి భారీ జనసందోహంతో దర్గాకు చేరుకోని ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు.

**.....దర్గాలో చేపట్టే కార్యక్రమాలివే.......**

22న భక్తులకు అన్నదానం...కందూర్లు(చీరాకులు) చెల్లించనున్నారు.23న దర్గాలో భక్తులతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేయడం జరుగుతోంది.

**..దర్గాకు వెళ్లే మారం ఇదిగో.............**

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్), నుంచి వయా కుర్మేడ్‌గే ట్ మీదుగా శాయిరెడ్డిగూడెం... .మోద్గులమల్లేపల్లి... పి.కే.మల్లేపల్లి ఈ దారి గుండా ఆర్టీసీ అధికారులు ఉర్సు సందర్భంగా ప్రత్యేక బస్సులుఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి. ఈ దర్గాలో జరుగుతున్న ఉర్సుకు హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, నిజమాబాద్, కరీంనగర్, ఓంగోల్, ప్రకాశం, నెల్లూరు, గిద్దలూరు,వరంగల్, ఖమ్మం, పిడుగురాళ్ల నాగర్జునాసాగర్, మాచర్ల, మహబుబ్‌నగర్, నల్గొండ సూర్యాపేట, భువనగిరి,పలు జిల్లాలోని భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. దర్గా చుట్టూ విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేశారు.భక్తులకు సకల వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామని దర్గా కమిటీ సభ్యులు మహ్మద్ యుసుఫ్ మంగళవారంతెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేసి తమ మొక్కులు చెల్లించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

**...హాజరుకానున్న రాజకీయ ప్రముఖులు:**

శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ, భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్, మాజీ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్, తదితరులు హాజరుకానున్నారు. నాంపల్లి సీఐ విఠల్ రెడ్డి, చింతపల్లి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలోదర్గా పరిసరాల్లో ఎలాంటి అవంచానీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలకు రక్షణ కల్గించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు.

# బీబీనగర్‌లో ప్రజా గోస – బీజేపీ భరోసా



**బీబీనగర్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)** : ప్రజా గోస – బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి బీబీనగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, బ్రాహ్మణపల్లి చౌరస్తాలో శక్తి కేంద్రం ఇంచార్జీ పొట్ట నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్ రెడ్డి, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి స్కీమ్ వెనుక ఎదో ఒక స్కామ్ ఉంటుందని, కేసీఆర్ దోచుకోవడం దాచుకోవడమే అనే ముఖ్య ఎజెండాతో పనిచేస్తున్నారన్నారని విమర్శించారు. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా విచక్షణారహితంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని దీవాళతీయిస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ కేసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టెందుకే గ్రామాల్లో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వనేనని నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు తీర్చడమే ధ్యేయంగా పని చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరుప్పల శ్రీధర్, వెంపటి సుదర్శన్, దీకొంద సత్యనారాయణ, పొట్ట భాస్కర్, ఆకుల సాయికుమార్, పెంచికల సాయిప్రసాద్, వంగూరి పరంకుషం, గణేశ్ ,రవి, సతీష్ నాయక్ తదతరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్



**త్రిపురారం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)** : నల్లగొండ జిల్లా త్రిపురారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను కోరారు..ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్, త్రిపురారం బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బహుమతుల నరేందర్, మండల పశువైద్యాధికారి సజ్జల శశికళ మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య మరియు పాలకమండలి సభ్యులు, త్రిపురారం బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాయన బోయిన వెంకటేశ్వర్లు యాదవ్, నీలా మోహన్ రావు (కళాంజలి వస్త్రాలయం) రైతు బంధు సమితి మండల కమిటీ సభ్యులు బొలిశెట్టి వెంకటేశ్వర్లు, అనుముల శ్రీనివాస్ రెడ్డి శీలం వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, నగిరి శ్రీనివాస్ గ్రామస్తులు తాతారావు, పశు వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### – సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం



**మునుగోడు, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం అన్నారు. మంగళవారం మండలంలోని రావిగూడెంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జమీర్, డాక్టర్ తిరుమల్, పంచాయతీ కార్యదర్శి స్వామి, ధనమ్మ ,రమాదేవి, లక్ష్మి, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పైళ్ల రైతు పక్షపాతి

### – రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి..

**బీబీనగర్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)** : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తూ రైతు పక్షపాతిగా నిలుస్తున్నారని రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో బునాది గాని కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకు తొలగింపు పనులను మక్తానంతారం గ్రామంలో మంగళవారం జైపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవికాలంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. బునాదిగాని కాల్వకు ఇరువైపుల గుర్రపుడెక్క ఆకు, కంప చెట్లు పేరుకుపోయి నీటి ప్రవాహం తగ్గి సాగునీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలియగానే సొంత నిధులతో జేసీబీలను పెట్టి చదువు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మక్తనంతారం సర్పంచ్ పసులాది లావణ్య శ్రీనివాస్, మగ్గంపల్లి సర్పంచ్ పిష్క లక్ష్మి లక్ష్మీనారాయణ, అంజిరెడ్డి, శెట్టి నరేష్ యాదవ్, పాదం శ్రీరాములు, బొక్క రామిరెడ్డి, ఐలయ్య బాల్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

## దరఖాస్తుతో పాటే విచారణ

### మున్సిపల్ కమీషనర్ రమణచారి




**నల్లగొండ, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)** : డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కోసం ఎంక్వయిరీ ని వెంటనే చేస్తున్నట్లు మున్సి పల్ కమిషనర్ డాక్టర్ కె.వి రమణా చారి తెలిపారు. మంగళవారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం నుండి ఈనెల 26 వరకు అర్హులైన లబ్ధిదారుల నుండి పట్టణంలో ఏర్పాటు చేసిన 12 కేంద్రాలలో దరఖాస్తులను తీసుకుంటు న్నట్లు పేర్కొన్నారు. అర్హత గల లబ్ధిదారులు సూచించిన గడువులోగా ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## నేటి నుంచి జీవాలకు ఉచిత నట్టల నివారణ మందులు

### – మండల పశువైద్యాధికారిణి ఉష



**బీబీనగర్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)** : ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు మండల వ్యాప్తంగా జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందును వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి ఉష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకం రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



**కేతేపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)**: కేతేపల్లి మండలం కొర్లపాహడ్ గ్రామానికి బొడ్డు రామ లింగయ్య అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలవమాల వేసి నివాళు లర్పించారు. అదే గ్రామానికి చెందిన కొప్పుల జానయ్య, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కొర్లపాహడ్ గ్రామానికి చెందిన బయ్య ప్రేమ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల పార్వతమ్మ , ఎంపీటీసీలు ఎడ్ల సంధ్య, బొజ్జ సుందర్,ఎంపీపీ గుత్తా మంజుల మాధవరెడ్డి, వార్డ్ మెంబర్లు బయ్య రాము, ఎడ్ల ప్రవీణ్ కుమార్, రావుల నర్సమ్మ,మాజీ సర్పంచ్ బయ్య బిక్షమయ్య యాదవ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల గణేష్, నాయకులు గుత్తా జగన్ రెడ్డి, బొల్లెపల్లి అంజయ్య, ఎడ్ల రమేష్, బయ్య నాగయ్య, బొడ్డుపల్లి సంతోష్ ,భయ్యా గణేష్, చిర్రా నవీన్, ఎడ్ల వేణు, ఎడ్ల ప్రవీణ్, మాధగోని శ్రీను, సూరారపు అనిల్, అనుముల రాజు, కడెం ఉపేందర్, మాధగోని సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**కేతేపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)**: పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం చెర్కుపల్లి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చెర్కుపల్లి గ్రామానికి చెందిన కుంచం శివప్రసాద్ (28) మంగళవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు పూర్తిగా తెలవాల్సి ఉంది.

## జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ



**కేతేపల్లి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)**: కేతపల్లి మండలం లో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసినారు.తనిఖీలో భాగంగా స్థానికంగా ఉన్న నర్సరీ పరిశీలించి 50% మొక్కలు మాత్రమే ఉన్నాయి. మిగతా మొక్కలు వెంటనే పెట్టాల్సిందిగా ఆదేశించారు. అదే విధంగా ప్రతి గ్రామ పంచాయతీకి 100 మందికి పైగా ఉపాధి పనులు కల్పించాల్సిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీ పెరుమళ్ళ శేఖర్ , గుడివాడ సర్పంచ్ శ్రవణ్ ,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఏపీవో సురేందర్ ఎంపీవో ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## కరెంటు షాక్‌తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు అందజేసిన ఎంపీపీ




**బీబీనగర్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్)** : మండలంలోని పెద్దపలుగు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నపలుగు తండాకు చెందిన బానోతు రమేష్ నాయక్ ఇటీవల కరెంట్ షాక్ కు గురై మృతి చెందాడు. బాధిత కుటుంబం నిరుపేదలు కావడంతో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి రూ. 5 లక్షల పరిహారాన్ని ఇప్పించారు. ఇట్టి చెక్కును మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్మవత్ బుచ్చాలు నాయక్, వార్డు సభ్యులు భర్మవత్ రమేష్ నాయక్, బానోతు సంతోష్ నాయక్, బానోతు జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతులను సన్మానించి పట్టు వస్త్రాలను అందజేసిన శ్రీ లింగబస్వేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు..



**బీబీనగర్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :** మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగబస్వేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, ధర్మకర్తలు ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా స్వామి వారి ప్రసాదం అందజేసి, ఎమ్మెల్యే దంపతులిద్దరిని ఘనంగా సన్మానించి, పట్టు వస్త్రాలను అందజేశారు. స్వామి వారికి ఎమ్మెల్యే సొంత ఖర్చులతో దాదాపు రూ. 4 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు గోరకంటి ముత్యాలు, యర్రబోతు భాస్కర్, అర్చకులు శేఖర్ శాస్త్రి, రాంసింగ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆల్వ బలవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా క్లినర్ మృతి, డ్రైవర్‌కు గాయాలు





**తిరుమలగిరి, ఫిబ్రవరి 21(మనం న్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రంలో మంగళవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో క్లినర్ మృతి చెందగా, డ్రైవర్‌కు గాయాలయ్యాయి. పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం జనగాం నుండి సూర్యాపేట వైపు వెళుతుండగా తిరుమలగిరి అంబేద్కర్‌నగర్ కాలనీ సమీపంలో లారీ బోల్తా పడిందని ప్రమాదంలో క్లీనర్ శివ మృతిచెందగా డ్రైవర్ జానికి గాయాలయ్యాయని తెలిపారు. డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ శివకుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## నాణ్యమైన పెట్రోల్ అందించాలి: మంత్రి

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 21(మనం న్యూస్):** వాహన దారులకు నాణ్యమైన పెట్రోల్ అందించాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర గాదరి కిశోర్‌కుమార్‌లు అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గుంటకండ్ల చంద్రారెడ్డి, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీలు దావుల వీరప్రసాద్‌యాదవ్, కందాల దామోదర్‌రెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## తోట పవన్‌పై అధికార బీఆర్ఎస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి21(మనం న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్‌పై అధికార బీఆర్ఎస్ నాయకులు తోట పవన్‌పై అధికార బీఆర్ఎస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జాజిరెడ్డిగూడెం మండల యువజన అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తోట పవన్‌కి ఏం జరిగినా స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ భాద్యత వహించాలన్నారు. ఈదాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్‌సే హాథ్ యాత్రకి, కాంగ్రెస్ పార్టీకి పెరిగిన ఆదరణ చూసి ఓర్వలేకనే ఇలాంటి దాడులకి తెగబడుతున్నారన్నారు. ఈప్రజాస్వామ్యంలో ప్రశ్నించే నైతిక హక్కు అందరికి ఉంటుందన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలో రెండు, నాల్గొవ స్థానం సాధించిన తిరుమలగిరి విద్యార్థులు



**తిరుమలగిరి, ఫిబ్రవరి21(మనం న్యూస్):** వరంగల్ జిల్లాలో ప్రేమలత మెమోరియల్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో తిరుమలగిరి విద్యార్థులు రెండవ, నాల్గవ స్థానం సాధించారు. మెండ్రాయి తిరుమలగిరి లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వెళ్లిన వెలిశాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు రెండవ స్థానం సాధించగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నాలుగో స్థానంలో నిలించారు. క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు తొమ్మిది వేల రూపాయాలు నగదు పారితోషకముతో పాటు, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈకార్యక్రమంలో కన్న పరుశరాములు, వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ చంద్రశేఖర్, రమాదేవి, లైన్స్‌క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రగౌడ్, కార్యదర్శి అయితే శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్, హెచ్ఎం శ్రవణ్‌కుమార్, కృష్ణవేణి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపై పోరాడాలి



**హుజూర్‌నగర్,ఫిబ్రవరి21,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో 2023 అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమని, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాడాలని అసెంబ్లీ పాలక్ దాసరి మల్లేశం, నియోజకవర్గ శక్తికేంద్రం కార్నర్ కో ఆర్డినేటర్ ముసుకుల చంద్రారెడ్డిలు అన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... .కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాన్యుల కోసం ప్రవేశపెట్టిన ఈ శ్రమ్‌కార్డులు ఆయుష్మాన్ భారత్ గురించి ప్రజలకు వివరిస్తూ, కేసీఆర్ వైఫల్యాలను తెలిపారు. అదే విధంగా రైతులకు ఫసల్‌భీమా పథకం, ఎరువుల సబ్సిడీ, ఉజ్వల గ్యాస్, జీవన్‌జ్యోతి పథకాల గురించి తెలిపారు. అభివద్ది పనులు సీసీరోడ్లు, పల్లెప్రకతి వనాలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్ సమావేశాల్లో వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండాను ఎగురవేయాలని బూత్‌స్థాయి నుండి బీజేపీని బలోపేతం చేసి, తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతర పోరాటాలు చేసి ప్రధానిమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదోళ్ళ రాజ్యం రావాలంటే బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పోలింగ్ బూత్ కమిటీ శక్తికేంద్రం ఇంఛార్జ్ వల్లపుదాసు గోపినాథ్, బూత్ అధ్యక్షులు గుండా నాగరాజు, కన్నెగుండ్ల రంగనాథ్, సోషల్ మీడియా కన్వీనర్ గంధం సతీష్, మంద వెంకటేశ్వర్లు, దేవిశెట్టి మురళి, పరందమయ్యా, సైదులు, అభినవ్‌రెడ్డి, సాయిపవన్, బూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

**తిరుమలగిరి, ఫిబ్రవరి21(మనం న్యూస్):** మండల పరిధిలోని రాజనాయక్‌తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2వ విడత కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మాకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సీహెచ్‌వో బిచ్చునాయక్, మాలోత్ సరిత, సుధాకర డాక్టర్ సమతరాణి, స్వరూపకుమారి, సంద్యారాణి, కిరణ్, సరిత,రజిత, రజిని, ఏల్లేష్ పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంఎల్‌ఏ సైదిరెడ్డి



**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 21, మనం న్యూస్:** మండల పరిధిలోని వేపల సింగారం గ్రామంలో మంగళ వారం ఆర్‌సీఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్నవారికి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు ఇస్తారని, ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచితంగా శాస్త్రచికిత్స చేస్తారని, ఇట్టి ఆవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ఏంపీవో మౌలానా, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో నాటిన మొక్కలను రక్షించుకోవాలి





**హుజూర్‌నగర్,ఫిబ్రవరి21,మనంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం నాటిన మొక్కలను రక్షించుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో హరితహారంలో నాటిన మొక్కలను, ఉపాధిహమీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శైలజ, టీఏలు అరుణ, శైలజ, ఎఫ్ఏలు నాగలక్ష్మి, మొగాలాభీలు పాల్గొన్నారు.

**కరక్కాయలగూడెంలో....**

మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామపంచాయితీ నందు ఏర్పాటు చేసిన గ్రామ పారిశుధ్య ప్రణాళిక, సర్వే కార్యక్రమం, ప్లాస్టిక్ వస్తువుల నిర్మూలించడంలో భాగంగా స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి మౌలానా, సర్పంచ్ కీత జయమ్మధనమూర్తి, ఉపసర్పంచ్ కల్పన, సూర్యపేట ఎస్‌బీఎం కో ఆర్డినేటర్ హరి, మండల ఏపీవో, ఏపీఎం, సీసీ, పంచాయితీ కార్యదర్శులు, టీఏలు, ఫిల్డ్ అసిస్టెంట్లు, వినోఏలు, గ్రామసిబ్బంది పాల్గొన్నారు.

## వీధి కుక్కలతో తస్మాత్ జాగ్రత్త

**చింతపల్లి ఫిబ్రవరి 21(మనం న్యూస్):** క్రూర మృగాల దాడిలో జంతువులు చనిపోవడం చూస్తోంటాం కానీ ఈ రోజు హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో చిన్నారి నడుచుకుంటూ రోడ్డుపై వెళ్తుండగా మంగళవారం మధ్యాహ్నం విధి కుక్కలు చిన్నారిపై దాడి చేశాయి. దీంతో స్థానికులు గమనించి అధికారులకు సమాచారం ఇచ్చారు.వెంటనే ఘటనస్థలానికి చేరుకోని వాటిని చేదరకొట్టారు.ఈ సమయంలోనే చిన్నారిపై 32 చోట్ల కుక్కలు దాడి చేయడం జరిగింది. ప్రజలందరూ గమనించాల్సిన విషయం ఏమిటీ అంటే చిన్న పిల్లలకు తినే పదర్థాలు ఇచ్చి రోడ్డుపైకి పంపవద్దు. ఒక వేల పంపిస్తే దగ్గరనే ఉండే పంపించాల్సిన అవసరం ఉంది. మన పిల్లలకు మనం రక్షణ లేకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉంటుంది. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటూ పిల్లలను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## కంటి వెలుగును-దేశానికి వెలుగు: కుర్మేడ్ సర్పంచ్ రుద్రమాదేవీ నరేంద్ర ప్రసాద్

**చింతపల్లి ఫిబ్రవరి 21(మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరూ కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాటకొండ రుద్రమాదేవీ నరేంద్రప్రసాద్ అన్నారు. చింతపల్లి మండలం కుర్మేడ్‌లో మంగళవారంకంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....18 సంవత్సరాలు నిండినప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోని దృష్టి లోపం ఉన్నవారు అద్దాలను పొందేందుకు ముందుకు రావాలన్నారు.ఆరోగ్య వైద్య సిబ్బందికి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటనన్నారు. రాష్ట్రలో సీఎం కేసీఆర్‌ప్రభుత్వం కంటి వెలుగుకు రూ. 84 ఖర్చు చేస్తోందన్నారు. గ్రామాభివృద్ధికీ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలను ప్రజలందరికి అందేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, మాజీ సర్పంచ్ కుర్మటీ బజారు, నాదిరి శ్రీశైలం, ఉప సర్పంచ్ జంగయ్య, సూపర్‌వైజర్ వెంకటచారి, అమృత, వార్డు సభ్యులు ఆయోధ్య, రాములు చలివేరు పార్వతమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన మల్లెపల్లి గ్రామస్తులు

**వలిగొండ, ఫిబ్రవరి 21 (మనం న్యూస్):** ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో మల్లెపల్లి గ్రామానికి స్మశాన వాటికకు 5లక్షల రూపాయలు మంజూరు చేశారు. అదేవిధంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరియు వీధి వీధినా సీసీరోడ్లు వేయిస్తున్నందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, 13వ వార్డుసభ్యులు ఈతాప నరసింహ, 14వ వార్డు సభ్యురాలు బుంగపట్ల యాదలక్ష్మీ సుధాకర్, సింగిల్‌విండో డైరెక్టర్ రేగు కొమురయ్య, మండల ఉపాధ్యక్షులు ఈతాప నరసింహ, పట్టణ ప్రధానకార్యదర్శి దొంతరబోయిన నరేష్, గ్రంధాలయ వైస్‌చైర్మన్ పల్లెర్ల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## పైళ్ల ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, ఫిబ్రవరి 21(మనం న్యూస్):** మండల కేంద్రంలోని మల్లెపల్లికి చెందిన దొంతర బోయిన నాగమణి గణేష్ చిన్న కూతురు వివాహానికి పైళ్ల ఫౌండేషన్ ద్వారా 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ కునపురి కవిత, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, నారి మల్లేష్, మండల ఉపాధ్యక్షులు ఈతాప నరసింహ, వార్డుసభ్యులు ఈతాప నరసింహ, బుంగపట్ల యాదలక్ష్మీ, సుధాకర్, సింగిల్‌విండో డైరెక్టర్ రేగు కొమురయ్య, ప్రధానకార్యదర్శి దొంతరబోయిన నరేష్, గ్రంధాలయ వైస్‌చైర్మన్ పల్లెర్ల రామచంద్రు, మర్రి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## 25 లోపు మోడల్ స్కూళ్ళలో పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి

**భువనగిరి, ఫిబ్రవరి21(మనం న్యూస్):** ఈనెల 25లోపు మోడల్ స్కూళ్ళలో అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను, ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్సుహాల్‌లో ఆయన విద్యాశాఖ సెక్యూరిటీ అధికారి ఆండాలు, ఆర్ అండ్‌బి ఇంజనీర్లు, మండల అభివృద్ధి అధికారులు, విద్యాదికారులు, ప్రధానోపాధ్యాయులతో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మోడల్ స్కూళ్ళలో చేపట్టిన పనులను సమీక్షించారు. జిల్లాలో 34మోడల్ స్కూళ్ళ కు గాను భువనగిరిలోని గాంధీనగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, కక్కినేని ప్రాథమిక పాఠశాలను ప్రారంభించుకున్నామని, మిగిలిన 32స్కూళ్ళలో ఈనెల 25లోపు అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు స్కూళ్ళ ప్రారంభానికి ప్రోటోకాల్ ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. అలాగే మన ఊరు మన బడి కార్యక్రమంలో ఉపాధిహామీ పనుల కింద చేపట్టిన కాంపౌండ్ వాల్స్, కిచెన్‌షెడ్స్, టాయిలెట్స్ తదితర పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అలాగే కూలిపోయేందుకు సిద్దంగా ఉన్న తరగతి గదులను కూల్చి వేసి చదును చేయాలని సూచించారు.





## సైనికున్ని సన్మానించిన బ్యాంక్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ

**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి21(మనం న్యూస్):** మండల కేంద్రంలోని బ్యాంక్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లోడి శోభ నర్సింహ్మాగౌడ్ కుమారుడు లోడి రాజుగౌడ్ ఇటీవల ప్రకటించిన అగ్నిపద్ ఆర్మీలో ఉద్యోగం సాధించారు. వారిని కాలనీ కమిటీ సభ్యులు కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బొబ్బిలి అంజిరెడ్డి, గౌరవాధ్యక్షులు బూడిద నాగరాజుగౌడ్, ఉపాధ్యక్షులు పంజాల రామకృష్ణగౌడ్, ప్రధానకార్యదర్శి బూడిద శేఖర్‌గౌడ్, కార్యదర్శి మొలుగూరి కరుణాకర్‌గౌడ్, కోశాధికారి గుండెగాని ఐలయ్యగౌడ్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ బీసు చందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లారెడ్డి హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన సర్పంచ్

**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి21(మనం న్యూస్):** ఆత్మకూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచితంగా ఏర్పాటుచేసిన మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ తమ గ్రామ ప్రజల కోసం ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఆర్గనైజర్ ఓబుల్‌రెడ్డి, డాక్టర్లు అంకిత, గోపి, జోత్స్న్య, రవీనా, మనీష్, పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామస్తులు పాశం అనంతరెడ్డి, లోడి వెంకటయ్య, పోతగాని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ బుక్ డే సందర్భంగా శ్రీశ్రీ కవితా పఠనం

**ఖమ్మం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :** రెడ్ బుక్ డే సందర్భంగా తెలంగాణ సాహితీ, తెలంగాణ ప్రజా సాంస్క ృతిక కేంద్రం(టిపిఎస్ కె) ఆధ్వర్యంలో శ్రీశ్రీ మహాప్రస్థానం కవితల్ని పలువురు కవులు, కవయిత్రులు చదివారు. తెలంగాణ సాహితీ జిల్లా కో కన్వీనర్ కట్టుకోజ్వల రమేష్ అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో రెడ్ బుక్ డే ప్రాముఖ్యత ను, ప్రాధాన్యతను తెలంగాణ ప్రజా సాంస్క ృతిక కేంద్రం జిల్లా కన్వీనర్ పారుపల్లి ఝాన్సీ వివరించారు. అనంతరం శ్రీశ్రీ కవితలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కవులు కపిల రాం కుమార్, అద్దంకి విప్లవ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్, అక్షరాల తోవ నిర్వాహకులు నామ పురుషోత్తం, కవయిత్రి తాళ్లూరి రాధ, జ్యోతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం

**ఖమ్మం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) :** అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం (బి) ఖమ్మం నందు, వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు అధ్యక్షతన మాతృభాష ఔన్నత్యం, పై విద్యార్థులకు అవగాహన సభను నిర్వహించడం జరిగింది. ఈ సభా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎస్పి హైస్కూల్ తెలుగు పండిట్, రచయిత కే.బ్రహ్మం విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త కె. బ్రహ్మం మాట్లాడుతూ,. మాతృభాష అనేది ప్రతి ఒక్కరూ వారి విద్యాభ్యాసంలో ఒక సబ్జెక్ట్ గా తప్పనిసరిగా చదవాలని, మాతృభాషను గౌరవించుకుంటే మన తల్లిని మనం గౌరవించుకున్నట్లు అని తెలియజెప్పడం జరిగింది. (సి) వసతి గృహ సంక్షేమఅధికారి,ఎ. శ్రీధర్, నాలుగో తరగతి సిబ్బంది మాన్సింగ్, వెంకన్న, నరేష్ ,మహేష్ పాల్గొన్నారు.

